## ఫైనల్లో హైదరాబాద్



స్పిన్ ఉచ్చులో రాజస్థాన్ చిత్తు
క్వాలిఫయర్-2లో ఘనవిజయం
షాబాజ్, అభిషేక్ స్పిన్‌తో రాయల్స్ 'ఖేల్' ఖతం
రాణించిన క్లాసెన్, త్రిపాఠి › 14



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



శనివారం SATURDAY 25.5.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 331 ‖ వెల (Price) రూ.6.50 | విదియ

శనివారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-45. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత ఋతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: విదియ సాయంత్రం 6-59 వరకు. నక్షత్రం: జ్యేష్ఠ ఉదయం 10-35 వరకు, తదుపరి మూల. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 8-57 నుంచి ఉదయం 10-35 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-41 నుంచి ఉదయం 7-26 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 4-11 నుంచి తెల్లవారుజామున 5-47 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD


www.ntnews.com /ntdailyonline


## ఎట్టకేలకు గురుకుల పీఈటీ పరీక్ష ఫలితాలు విడుదల

29 నుంచి జూన్ 4వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ › 12

## జూన్ 27 తర్వాత ఎప్‌సెట్ కౌన్సెలింగ్

› 12



## తుఫానుగా మారనున్న వాయుగుండం

ఈశాన్య రాష్ట్రాలకు వర్ష సూచన
ఒడిశా, బెంగాల్, బంగ్లాదేశ్‌పై 'రెమల్' తుఫాను ప్రభావం › 3
ఆదివారం తీరం దాటే అవకాశం



## సిడ్నీలో షాద్‌నగర్ యువకుడి మృతి

నాలుగు రోజుల క్రితం అదృశ్యం
సముద్రతీరంలో విగతజీవిగా అరవింద్ › 12



## 889 మంది అభ్యర్థులు 58 స్థానాలు

ఆరో దశ ఎన్నికలకు నేడు పోలింగ్
6 రాష్ట్రాలు.. 2 యూటీల్లో ఎన్నికలు
బరిలో మనోహర్‌లాల్ ఖట్టర్, మేనకాగాంధీ, మెహబూబాముఫ్తీ తదితర ప్రముఖులు › 8


## 27న ఓటు హక్కు ఉన్నవారికి సెలవు

› 2



## జూన్ 30 వరకు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

సామాన్య భక్తుల సౌకర్యార్థం టీటీడీ నిర్ణయం › 10






• విత్తన వెతలు



కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం ఆర్గొండ సొసైటీ వద్ద జీలుగ విత్తనాల కోసం కాగితాలను క్యూలో ఉంచి నిల్చున్న రైతులు




రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం కందవాడ గ్రామంలోని రైతు వేదికలో విత్తనాల కోసం క్యూలో ఉన్న రైతులు

# రైతన్న అరిగోస

- అన్నదాతకు శాపంగా ప్రభుత్వ నిర్లక్ష్యం.. ఎర్రటి ఎండలో రైతుల క్యూ
- రాష్ట్రవ్యాప్తంగా విత్తనాలకు కొరత.. అందుబాటులో ఉంచని కాంగ్రెస్ సర్కారు
- అన్నదాతకు తప్పని పడిగాపులు.. విత్తన మేళాల్లో పలుచోట్ల గందరగోళం
- తెలంగాణ సోనా, ఆర్‌ఎన్‌ఆర్‌కు డిమాండ్.. విత్తనాలు దొరక్క రైతన్న అగచాట్లు

వానకాలం సాగుకు సన్నద్ధమవుతున్న రైతన్నను ఆదిలోనే కష్టాలు పలుకరించాయి. ఎరువులు, విత్తనాలు పుష్కలంగా ఉన్నాయని ప్రభుత్వం చెప్తున్నా క్షేత్రస్థాయి పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. వరి, పత్తి, జీలుగ విత్తనాల కోసం రైతన్న కాళ్లరిగేలా తిరుగుతున్నాడు. అప్పుడెప్పుడో దాదాపు దశాబ్దం క్రితం మాయమైన విత్తన క్యూలు మళ్లీ దర్శనమిస్తున్నాయి. గంటల తరబడి లైన్లలో నిలబడలేని రైతులు చెప్పులు, పాస్ పుస్తకాలు పెడుతూ మునుపటి రోజులను గుర్తుచేసుకుని రంధిపడుతున్నారు. ఇదే అదునుగా చెలరేగిపోతున్న అక్రమార్కులు నకిలీ విత్తనాలతో రైతులను నిండా ముంచే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో ఎడాపెడా పట్టుబడుతున్న నకిలీ విత్తనాలు అన్నదాతల గుండెల్లో గుబులు రేపుతున్నాయి. ఇంకోవైపు, విత్తనాలు, ఎరువులు యథేచ్ఛగా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నాయి. అధిక ధరలు రైతులను పీల్చిపిప్పిచేస్తున్నాయి. › 3

### అసెంబ్లీ ముట్టడికి మేమొస్తం



కేసీఆర్ మమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటే మాయదారి కాంగ్రెస్ వచ్చి మాకు కష్టాలు తెచ్చిపెట్టింది. సాగు నీళ్లు ఇయ్యలేదు, కరెంటు ఇయ్యలేదు, ఆఖరుకు రైతుభరోసా ఇయ్యలే. రైతుల పక్షాన మీరు పోరాడండి. మేమంతా వచ్చి అసెంబ్లీని ముట్టడిస్తాం. అందరం కలిసి ప్రభుత్వాన్ని నిలదీద్దాం.

- హరీశ్‌రావుతో మిట్టపల్లి గ్రామ రైతులు

# అన్నదాతలే అడ్డా కూలీలు

### కరెంటు, నీళ్లు లేవు



మాది మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం కౌడిపల్లి. మాకు మూడు ఎకరాల పొలం ఉంది. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు వ్యవసాయం చేసిన. ఊర్లో ఇతరుల పొలం పనులకు కూడా వెళ్లేవాడిని. ఇప్పుడు కరెంటు, నీళ్లు సరిపడాలేవు. మూడు నెలల క్రితం హైదరాబాద్‌కి వచ్చి అడ్డా కూలీగా పని చేసుకుంటున్నా. మా పిల్లలు కంపెనీల్లో పని చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం రుణమాఫీ చేసి, వ్యవసాయానికి అండగా ఉండాలి.

- భిక్షపతి, జగద్గిరిగుట్ట అడ్డా

- రాష్ట్రంలో కుంటుపడిన వ్యవసాయం
- వెక్కిరిస్తున్న కరెంటు, సాగునీటి ఇబ్బందులు
- వేధిస్తున్న బ్యాంకర్లు, ఫైనాన్స్ వ్యాపారులు
- ఆర్థిక అష్టదిగ్బంధంలో అన్నదాతలు
- ఉపాధి కోసం తప్పని వలసలు

హైదరాబాద్ సిటీబ్యూరో/ కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట/జీడిమెట్ల, మే 24(నమస్తే తెలంగాణ): మత్తడులు దుంకిన చెరువులన్నీ నెర్రలు బారాయి. పరుగులు పెట్టిన కాలువలన్నీ మోడుబారాయి. పంటలు పండిన నేలలన్నీ బీడు బారాయి. పసిడి పంటలకు నిలయమైన పల్లెసీమలు కరువు కోరల్లో చిక్కుకున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరువాత వ్యవసాయం ముఖచిత్రమే మారిపోయింది. సాగుకు నీళ్లులేవు.. నీళ్లున్నా విత్తులేదు.. విత్తు ఉన్నా పంటరాదు.. పంట వచ్చినా కొనే దిక్కులేదు..వెరసి వ్యవసాయమే దండుగైంది. తరతరాలుగా నేలను నమ్ముకున్న రైతు బతుకు ఆగమైంది. కన్నతల్లిలాంటి › 12వ పేజీలో



హైదరాబాద్ గండిమైసమ్మ చౌరస్తాలో కూలి పనులకోసం ఎదురుచూస్తున్న రైతులు



చౌటుప్పల్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక ప్రచారక సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, వేదికపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, యాదాద్రి జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్, అంజయ్య, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, బీఆర్‌ఎస్ నాయకులు పల్లె రవి

# తులం ఇనుమూ ఇవ్వరు

- హామీలు అమలు చేయని సీఎం రేవంత్‌రెడ్డి
- ఆడబిడ్డలకు లక్షన్నర తులాల బంగారం బాకీ
- బోనస్ పేరుతో కాంగ్రెస్ బోగస్ డ్రామాలు
- నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలేవీ?
- రాష్ట్రం దివాలా తీసిందని సీఎం అంటరా?
- అటు పదేండ్ల నిజం.. ఇటు ఆర్నెల్ల అబద్ధాలు
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నల్లగొండ ప్రతినిధి, మే 24(నమస్తే తెలంగాణ)/ యాదాద్రి భువనగిరి (నమస్తే తెలంగాణ): కల్యాణలక్ష్మి పథకం కింద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆడబిడ్డలకు తులం బంగారం కాదు కదా.. తులం ఇనుము కూడా ఇవ్వరని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కే తారకరామారావు విమర్శించారు. ఆరు నెలల్లో లక్షన్నర పెండ్లిళ్లు జరిగాయని, ఈ లెక్కన ఆడబిడ్డలకు రేవంత్‌రెడ్డి లక్షన్నర తులాల బంగారం బాకీ ఉన్నారని చెప్పారు. గత ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమిటో పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్-ఖమ్మం-నల్లగొండ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నల్లగొండ జిల్లా నకిరేకల్, మునుగోడు, దేవరకొండ, యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఆయా సమావేశాల్లో కేటీఆర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయని సీఎం రేవంత్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని, 6 నెలల్లో › 2వ పేజీలో

• సర్కారు వారి పాట..

# అమ్మకానికి భూములు!

- నిధుల సమీకరణపై సర్కారు కసరత్తు
- బుద్వేల్‌లోని 75 ఎకరాలకు అర్రాస్!
- రూ.4వేల కోట్ల సమీకరణే లక్ష్యం
- దశల వారీగా మరిన్ని భూములకు స్కెచ్

హైదరాబాద్, మే 24 (నమస్తే తెలంగాణ): సులభంగా, వేగంగా నిధుల సమీకరణ కోసం భూములను అమ్మాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు సమాచారం. ఇటీవల జరిగిన ఉన్నతస్థాయి సమీక్షలో రాష్ట్రవ్యాప్తంగా అమ్మకానికి సిద్ధంగా ఉన్న భూములను గుర్తించాలని అధికారులను ఆదేశించినట్టు విశ్వసనీయ వర్గాలు చెప్తున్నాయి. ప్రధానంగా టీఎస్‌ఐఐసీ పరిధిలో ఉన్న భూములపై ఫోకస్ పెట్టాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఈ శాఖ పరిధిలోని భూములను ఇప్పటికే అభివృద్ధి చేసి, మౌలిక వసతులుకల్పించి సిద్ధంగా ఉంచుతారు కాబట్టి అమ్మడం సులభం అవుతుందని ప్రభుత్వం భావిస్తున్నది. పక్కనే పరిశ్రమలు కూడా ఉంటాయి › 10వ పేజీలో

## 2న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ!

రాష్ట్ర అధికారిక గీతంగా 'జయ జయహే తెలంగాణ'
మార్పులతో అధికారిక చిహ్నం విడుదల › 10
ఘనంగా ఏర్పాట్లు.. ముఖ్య అతిథిగా సోనియాగాంధీ



## మావాళ్లతో కొట్టిస్తం.. సస్పెండ్ చేయిస్తం

ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్‌పై మహిళల జులుం
చుట్టం కోసం బస్సు ఆపాలని పట్టు
ప్రయాణికులు ఒప్పుకోకపోవడంతో ఆపకుండా ముందుకు పోనిచ్చిన డ్రైవర్
ఆపకపోవడంతో మహిళల శివాలు
నోటికొచ్చినట్టు తిట్లు.. దురుసు ప్రవర్తన
చివరికి పోలీస్‌స్టేషన్‌కు పంచాయితీ
నకిరేకల్‌లో తలపోటు వ్యవహారం

నకిరేకల్, మే 24: 'ఏమనుకుంటున్నరు మీరు.. సూర్యాపేట రాని.. మావాళ్లతో కొట్టిస్తం.. ఉద్యోగం ఎట్ల చేస్తరో చూస్తం.. సస్పెండ్ చేయిస్తం..'.. ఇదేదో పగ, ప్రతీకారాలతో చెలరేగిపోయి ఒకరినొకరు అనుకున్న మాటలు కాదు.. తమ చుట్టం కోసం బస్సు ఆపలేదన్న కారణంతో డ్రైవర్, కండక్టర్లపై నలుగురు మహిళలు ఇలా విరుచుకుపడ్డారు. దాదాపు కొంత సమయం పాటు రాద్ధాంతం కావడంతో పంచాయితీ కాస్తా పోలీస్‌స్టేషన్‌కు చేరింది. ఇటు పోలీసులు, అటు ఆర్టీసీ అధికారులకు తలపోటు తెప్పించిన ఈ వ్యవహారం › 2వ పేజీలో

# క్యాబినెట్ బెర్త్‌కు పైరవీలు!

## ఎంపీ ఫలితాలతో పదవుల ముడి

- ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం కరువు
- ప్రాతినిధ్యం ఉన్న జిల్లాలకే అవకాశం?
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీల్లో నలుగురికి అవకాశం ఉంటుందని సీఎం హింట్
- పాలమూరు ఫలితంతో మక్తల్‌కు లింకు
- పైరవీల్లో హస్తంపార్టీ నేతలు బిజీబిజీ

హైదరాబాద్, మే 24 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అధికార కాంగ్రెస్ వర్గాలలో విస్తృతంగా ప్రచారం జరుగుతున్నది. మంత్రివర్గంలో ఇప్పటికే ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ విజయానికి కారణమైన ఎమ్మెల్యేలను పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉందని ఈ వర్గాలు భావిస్తున్నాయి. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ముదిరాజ్ సామాజికవర్గ జనాభా అత్యధికంగా ఉండటంతో ఇక్కడ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే ఇదే సామాజిక వర్గానికి చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి దక్కే అవకాశం › 10వ పేజీలో



# కరోడ్‌పతి ట్యాక్స్ విధించాలి!

- కోట్లకు పడగలెత్తిన వారిపై పన్నులు పెంచాలి
- 10 కోట్ల కంటే ఎక్కువ ఆస్తులుంటే 2%
- రూ. 100 కోట్లు దాటితే 4 శాతం పన్ను
- దేశంలో ఆర్థిక అసమానతలు తగ్గడానికే
- వరల్డ్ ఇనీక్వాలిటీ ల్యాబ్ నిపుణుల సూచన

దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు తగ్గించాలంటే ఏం చేయాలి? సంపదను బట్టి కుబేరులను విభజించి అందుకు అనుగుణంగా 'కరోడ్‌పతి ట్యాక్స్' విధించాలంటూ ఫ్రాన్స్‌కు చెందిన వరల్డ్ ఇనీక్వాలిటీ ల్యాబ్ అర్థికవేత్తలు సంచలన సూచన చేశారు. 10 కోట్లు, 100 కోట్లు, ఆపైన సంపద కలిగిన వారిని క్యాటగిరీలుగా విభజించి పన్ను విధించాలని, దీనివల్ల ఆర్థిక అసమానతలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. › 9





రాజ్‌కుమార్ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు

## జీతాల్లేక ఒత్తిడి..

### 104 డ్రైవర్ హఠాన్మరణం

విధుల్లో ఉండగానే గుండెపోటు
దవాఖానలో సీపీఆర్ చేస్తుండగానే మృతి
5 నెలలుగా వేతనాలు రాక మానసిక క్షోభ
జిల్లా వైద్యాధికారి వేధింపులతోనే: మృతుడి బంధువులు, తోటి ఉద్యోగులు › 12